TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 255 | శుక్రవారం 13 - 12 - 2024 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6 /-

## జమిలీ ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం

**జనం వెలుగు, న్యూఢిల్లీ, డిసెంబర్ 12:–** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్దమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది.జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గ చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ to పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు



జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు. అంటే వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన తరువాత, దానిని సంబంధిత పార్లమెంటరీ కమిటీకి పంపే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా ఈ బిల్లులపై విస్తృత సంప్రదింపులు జరిపేందుకు ఆసక్తి చూపుతోంది. ఈ కమిటీ ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభల స్పీకర్లను కూడా సంప్రదించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికతో ముందుకెళ్తున్న ప్రభుత్వం లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఉన్నతస్థాయి కమిటీ చేసిన సిఫార్సులను సెప్టెంబరులో ఆమోదించింది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీ దేశవ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించిన తర్వాత 11 సిఫార్సులు చేసింది.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్

**జనం వెలుగు, ఆర్మూర్:–** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించాడు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి, పెర్కిటు గ్రామాలలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల కోసం నిర్వహించిన ప్రజాపాలనలో దరఖా స్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించాడు. స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను కలెక్టర్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నాడు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివాశ స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర



అంశాలను పరిశీలిస్తూ ఆయన మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించాడు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది. రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు. ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశాడు. ప్రభుత్వ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ, తప్పి దాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని ఆయన సూచించాడు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నాడు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించాడు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, తహశీల్దార్ గజానంద్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించి, ఒలింపిక్ స్థాయికి ఎదగాలి

**సిఎం రేవంత్ రెడ్డి పేరును నిలబెట్టాలి**

**తెలంగాణ కో ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**

**జనం వెలుగు, బాల్కొండ:–** ఈ నెల 10 నుండి 12 వరకు నిర్వహించిన క్రీడలలో రాణించి గెలుపొందిన విద్యార్థులు (క్రీడాకారులు) జిల్లా, రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను కనబరచి ఒలింపిక్ స్థాయికి ఎదిగాలని తెలంగాణ కో ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి ఆకాంక్షించాడు. మండల కేంద్రమైన బాల్కొండ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 10 నుండి 12 వరకు సిఎం కప్ నిర్వహించిన క్రీడా పోటీల ముగింపు ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించాడు. సిఎం కప్ అను పేర నిర్వహించిన ఈ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు తమ ప్రతిభ ను కనబరచి సిఎం పేరు నిలపాలని





విద్యార్థులను ఆయన కోరాడు. గత ప్రభుత్వం చేయని విధంగా విద్యా రంగానికి కాంగ్రెసు ప్రభుత్వం ఎంతో ఎనలేని సేవ చేస్తోందని ఆయన తెలిపాడు. సిఎంకు విద్యార్థుల పట్ల గల నిబద్ధతే తెలంగాణాను విద్యా రంగంలో అగ్రభాగాన నిలపడానికి ఇటీవల నిర్వహించిన మెగా డిఎస్సి నిర్వహించడమే గాకుండా, సకాలంలో విధులలో చేరే విధంగా ఉత్తర్వులను జారీ చేసిన ఘనత కాంగ్రెసుదేనని ఆయన అన్నాడు. చరిత్రలో గతంలో ఎన్నడూ లేని



విధంగా విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచడం జరిగిందని ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు నిర్వహించామని ఆయన చెప్పాడు. బాల్కొండ క్రీడా మైదానాన్ని తీర్చి దిద్దడానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని ఇట్టి విషయాన్ని సిఎం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన చెప్పాడు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎంపిడిఓ విజయ భాస్కర్ రెడ్డి, ఎంఇఓ బట్టు రాజేశ్వర్, క్రీడల ఆర్గనైజర్ రాజ్ కుమార్, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

## కనిష్ఠ స్థాయి రికార్డు కు పడిపోయిన రూపాయి విలువ

**జనం వెలుగు, ముంబై డిసెంబర్ 12:–** ఇండియన్ కరెన్సీ రూపాయి విలువ గురువారం రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయింది. మరోవైపు అమెరికా డాలరుకు డిమాండ్ పెరిగింది. డాలరుతో పోల్చినప్పుడు రూపాయి విలువ 84.88 కు చేరింది. యుఎస్ బాండ్స్ ఈల్డ్స్ కూడా గురువారం పుంజుకున్నాయి. భారతీయ రిజర్వు బ్యాంకు ఎప్పటిలానే గురువారం కూడా స్పాట్ మార్కెట్ లో డాలర్లను అమ్మేసింది. న్యూ ఆల్ టైమ్ లోస్ నుంచి రూపాయి విలువను కాపాడడానికి మద్దతు ఇచ్చింది. కాగా ఇండియా రిటైల్ ఇన్ ఫ్లేషన్ డేటా కోసం మదుపరులు ఎదురుచూస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లితండ్రుల సమావేశం

**జనంవెలుగు, నందిపేట్:–** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం తల్లీ తండ్రుల సమావేశం



నిర్వహించబడింది. ఈ సమావేశం ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థుల భవిష్యత్ విషయంపై తల్లీ తండ్రుల సహకారం అవసరమని ప్రిన్సిపాల్ అరుగుల చిన్నయ్య తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై మరింత శ్రద్ధ చూపించి, వారి ప్రగతికి సహాయపడాలని ఆయన అభిప్రాయపడ్డారు. కలాశాల ప్రిన్సిపాల్ అరుగుల చిన్నయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి వెంకటేశం, కె శ్రీనివాస్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో, బిసిలకు రిజర్వేషన్లను కేటాయిస్తాంది

### కాంగ్రెసు ఒబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నరేందర్ గౌడు

**జనం వెలుగు, ఆర్మూర్:–** త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కుల గణన ఆధారంగా బిసిలకు కాంగ్రెసు ప్రభుత్వం రిజర్వేషన్లను కల్పించనుందని ఓబిసి సెల్ కాంగ్రెసు పార్టీ జిల్లా





అధ్యక్షుడు నరేందర్ గౌడు తెలిపాడు. కాంగ్రెసు భవన్ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. బిఆర్ఎస్ పార్టీ గత పదేళ్లుగా బిసిలను వంచించడం వలన రాజకీయంగా, ఆర్థికంగా బిసిలు చాలా వెనకబడి పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. బిసిలకు ఏదో చేశామని చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీ కొంతమందికి గొర్రెలను, బర్రెలను, చేప పిల్లలను పంపిణి చేసి బిసిలను ఉద్ధారించామని ప్రగల్భాలను బిఆర్ఎస్ నాయకులు పలుకుతున్నారని ఆయన విమర్శించాడు. కాంగ్రెసు పార్టీ బిసిలను విస్మరిస్తాందని బిఆర్ఎస్ నాయకురాలు కవిత మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నాడు. బిఆర్ఎస్ హయాంలో వివిధ బిసి కార్పొరేషన్ ల ద్వారా ఎంత మందికి బిసిలకు కార్పోరేషన్ రుణాలను మంజూరు చేశారో కవిత సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపాడు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే కాంగ్రెసు ప్రభుత్వం బిసిల అభ్యున్నతి కోసం ప్రణాళికలు, మంత్రి వర్గంలో బిసిలకు పెద్ద పీట వేయడంతో పాటు సంస్థాగతంగా పదవులను కాంగ్రెసు ప్రభుత్వం కట్టబెట్టిందని ఆయన చెప్పాడు. తమరి బిఆర్ఎస్ పార్టీలో కేవలం తమరి కుటుంబీకులకే పార్టీ పదవులు దక్కాయని ఆయన మండిపడ్డాడు. ఈ కార్యక్రమంలో నగర యువజన కాంగ్రెస్ మాజి అధ్యక్షుడు ప్రీతం, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

## కులాల పేరు మార్పుపై బీసీ కమిషన్ భేటీ

**జనం వెలుగు, హైదరాబాద్:–** బీసీ కమిషన్ ఉమ్మడి పది జిల్లాల్లో మరియు బీసీ కమిషన్ కార్యాలయంలో జరిగిన బహిరంగ విచారణలో కులాల పేరు మార్పుపై విజ్ఞప్తి చేసిన కులాల ప్రతినిధులతో గురువారం కమిషన్ మార్పు కోరిన కులం ఇతర ప్రతిపాదనలు వారి నుండి అభిప్రాయాలు తీసుకుని రికార్డ్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా దొమ్మర, వంశరాజ్, తమ్మలి కుల సంఘాల ప్రతినిధులు హాజరై తమ కులాల యొక్క స్థితిగతుల గురించి వివరిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో దొమ్మర కులం వారు తమ కులం పేరు ను గడ వంశీ గా మార్చవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది అదేవిధంగా వంశరాజ్ కులం వారు తమ కులం పేరు లో నుండి



పిచ్చిగుంట్ల అనే పదాన్ని పూర్తిగా తొలగించాలని, తమ్మలి కులం వారు తమ కులం నుండి నాన్ బ్రాహ్మిన్, సూద్రా క్యాస్ట్ పదాలను తొలగించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ పదాలతో తాము సమాజంలో అనేక అవమానాలు అవహేళనలు ఎదుర్కొంటున్నామని ఆరే రాములు, మురళి కృష్ణ, వట పత్ర సాయి మొదలగు కుల ప్రతినిధులు వారి యొక్క ఆవేదనను కమిషన్ ముందు వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి నిరంజన్, చైర్మన్, సభ్యులుశ్రీ రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, డిప్యూటీ డైరెక్టర్ యు శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జి సతీష్ కుమార్, రిసెర్చ్ ఆఫీసర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.